కోరుట్ల: పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ అధ్యక్షురాలు లావణ్య, పద్మశాలీ సంఘం నాయకులు

మల్లాపూర్: మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రాయికల్: పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

ఆచార్యుడికి ఘన నివాళి

- జిల్లా వ్యాప్తంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు

జగిత్యాల టౌన్/రాయికల్/ మల్లాపూర్/మారుతీనగర్/కోరుట్ల/కోరుట్ల రూరల్, సెప్టెంబరు 21: జిల్లా వ్యాప్తంగా శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పద్మశాలీ, వివిధ సంఘాలు, నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా, జగిత్యాల పట్టణంలోని అంగడిబజార్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి, పద్మశాలీ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు బోగ గంగాధర్, నాయకులు గాదాసు రాజేందర్, బోగ రాజ్‌కుమార్, ఆకుబత్తిని శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే, అంగడిబజార్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాశ్‌రావు, బొల్లం విజయ్, పీసీ హన్మంత్‌రెడ్డి, సతీశ్, రాజు, మానాల కిషన్, పూటూరి గౌరిశంకర్, పుప్పాల నర్సింగరావు, దేవేందర్‌రావు, నారాయణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రాయికల్, ఇటిక్యాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలీ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు తాటిపాముల విశ్వనాథం, యువజన సంఘం అధ్యక్షుడు సామల సతీశ్, కౌన్సిలర్లు శ్రీరాముల సత్యనారాయణ, ఎలిగేటి అనిల్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్, ఉపాధ్యక్షుడు సింగని సతీశ్, రవి, కళ్యాణ్, లఖన్, గాజెంగి అశోక్, ఆడెపు నర్సయ్య, లక్ష్మీనారాయణ, గంగాధర్, అధ్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి బోగ రాజు, కోశాధికారి దాసరి నవీన్, నాయకులు సామల్ల వేణు, శ్రీనివాస్, సభ్యులు సామల్ల మహేశ్, శేఖర్, భూమేశ్వర్, రాము, రాజు, రాజారామ్, మచ్చ రాజు, తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలీ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, కాంగ్రెస్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు అయ్యోరి దశరథం, మాజీ అధ్యక్షుడు సిరిపురం రవీందర్, తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని మార్కండేయ ఆలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు ద్యావనపెల్లి రాజారాం ఆధ్వర్యంలో సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో పద్మశాలీ సేవా సంఘం ఉపాధ్యక్షుడు సంకు ఆనంద్, కార్యదర్శి భీమనాతి సత్యనారాయణ, సభ్యులు భాస్కర్, ఒడ్డెపెల్లి శ్రీనివాస్, ద్విజెందర్, తులసీరాం, ప్రసాద్, గంగాధర్, శ్రీధర్, సదానందం, సత్యనారాయణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలీ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం సభ్యులు తాటికొండ విష్ణు, రామకృష్ణ, అంబల్ల సుదర్శన్, కట్కం గణేశ్, వాసం నరేశ్, ఎన్నం రాజేశ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌక్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, విగ్రహ కమిటీ అధ్యక్షుడు ముల్క ప్రసాద్, నాయకులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, బింగి వెంకటేశ్, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ, మోర్తాడు లక్ష్మీనారాయణ, పద్మశాలీ సంఘం రాష్ట్ర నాయకులు గడ్డం మధు, జిల్లా ధనుంజయ్, చెన్న విశ్వనాథం, జక్కుల జగదీశ్వర్, సంఘం పట్టణాధ్యక్షుడు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్: కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకురాలు బోగ శ్రావణి

తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదే

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 21: వయో వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని, విస్మరిస్తే చర్యలు తప్పవని జగిత్యాల ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ మధుసూదన్ హెచ్చరించారు. ఆర్డీవో చాంబర్‌లో శనివారం వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద దాఖలైన కేసుల్లో కొడుకులు, కోడళ్లు, కూతుళ్లు ఆర్డీవో ఎదుట విచారణకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటిజన్స్ ఫోరం జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, కమిటీ ప్రతినిధులు వెల్ముల ప్రకాశ్‌రావు, నాయకులు నర్మద, పద్మజ, ఎఫ్ఆర్‌వో కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

జ్వర సర్వే చేపట్టాలని వినతి

రాయికల్, సెప్టెంబర్ 21: రాయికల్ పట్టణంతో పాటు మండలంలో ప్రజలు విష జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని, వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే చేపట్టాలని బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎలిగేటి అనిల్, వల్ల కొండ మహేశ్ గౌడ్, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, మహేందర్, సాయికుమార్, బాబా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

రాయికల్, సెప్టెంబర్ 21: బస్సులో పోగొట్టుకున్న నగదును ప్రయాణికురాలికి ఇచ్చి ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. రాయికల్ మండలం దావనపెల్లి గ్రామానికి చెందిన చెల్లెపెల్లి రజిత జగిత్యాల నుంచి దావన్‌పెల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సులో ప్రయాణించింది. కాగా, ఆమె రూ. 25,500 బస్సులో పోగొట్టుకుంది. నగదు కండక్టర్, డ్రైవర్ రాజారెడ్డి, అంజికి దొరికింది. వారు నగదును రజితకు ఇచ్చి నిజాయితీ చాటుకున్నారు. ఆర్టీసీ సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

రాయికల్, సెప్టెంబర్ 21: జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ సూచించారు. అల్లీపూర్ పల్లె దవాఖానలో శనివారం ఆయన రికార్డులు, మందుల వివరాలు పరిశీలించారు. రాయికల్ పట్టణంలోని ఇందిరానగర్, బుడగ జంగాల కాలనీ వాసులకు జ్వరాల నియంత్రణ చర్యలపై సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, హెచ్ఈవో సాగర్ రావు, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ భూమయ్య పాల్గొన్నారు.

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా లక్ష్మీమనోహర్

జగిత్యాల, సెప్టెంబర్ 21: జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా డాక్టర్ లక్ష్మీమనోహర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కాగా, పశుసంవర్ధక శాఖ అధికారిని తెలంగాణ నాన్ గెజిటెడ్ పశు సంవర్ధక శాఖ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా శాఖ తరపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి బోనగిరి నరేశ్, అధ్యక్షుడు కందుకూరి పూర్ణచందర్, ఉపాధ్యక్షుడు గరిగంటి రవి, కార్యదర్శి నాగేందర్ రెడ్డి, కోశాధికారి గణేశ్, ఆయా సంఘాల నాయకులు ఎలిగేటి రవీందర్, ఆనందం, రాజ్‌కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ అశోక్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్లు సంతోష్ కుమార్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులతో కూడిన వర్షం

సారంగాపూర్, సెప్టెంబర్ 21: మండలంలో శనివారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో అరగంట పాటు భారీ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. రేచపల్లి-లక్ష్మీదేవిపల్లి గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై భారీ వృక్షం పడి రాకపోకలు నిలిచిపోయాయి. రేచపల్లికి చెందిన దీటి వినోద్, సాతల్ల మనోజ్, శేఖర్ స్పందించి ట్రాక్టర్ సహాయంతో రోడ్డుకు అడ్డంగా పడిపోయిన చెట్టును పక్కకు తొలగించారు.

కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల, సెప్టెంబర్ 21: పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ సమీపంలో ఉన్న దుర్గామాత ఆలయంలో దేవి శరన్నవరాత్రోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పెండెం గణేశ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 21: హైదర్‌పల్లి గ్రామానికి చెందిన మారం పెల్లి పోచయ్య, మారంపెల్లి సాగర్ ద్విచక్ర వాహనంపై శుక్రవారం ధర్మపురి మండలం తీగల ధర్మారంలో బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లారు. రాత్రి తిరిగి వస్తున్న క్రమంలో కల్లెడ శివారులో బర్రెను ఢీకొట్టడంతో పోచయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సాగర్‌కు గాయాలు కాగా వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. సాగర్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

తప్పిన ప్రమాదం

కొడిమ్యాల, సెప్టెంబర్ 21: మండలంలోని సూరంపేట గ్రామంలో 33 కేవీ విద్యుత్ స్తంభం శనివారం మధ్యాహ్నం విరిగి పడింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో నళ్లాల బావి వద్ద పొలాల్లో విద్యుత్ స్తంభం విరిగి కింద పడిపోయింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ట్రాన్స్‌కో అధికారులు స్తంభాన్ని సరి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

ఓటరు జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ

కథలాపూర్, సెప్టెంబర్ 21: మండలంలో పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాలపై 91 అభ్యంతరాలు వచ్చినట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు. అభ్యంతరాలను త్వరలోనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కాగా, ఆయా గ్రామాల్లో ఎంపీడీవో శంకర్, ఎంపీవో రాజశేఖర్ శనివారం సాయంత్రం పర్యటించి ఓటరు జాబితాలపై వివరాలు సేకరించారు.

విద్యార్థులకు అభినందన

మేడిపల్లి/జగిత్యాల రూరల్/ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21: మేడిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 15 మంది, కొండాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 18 మంది, జగిత్యాల రూరల్ మండలం చలిగల్ జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 27 మంది, ఇబ్రహీంపట్నం మండలం గోదూర్ జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 15 మంది విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. కాగా, విద్యార్థులను శనివారం ప్రధానోపాధ్యాయులు హమీద్, సత్తార్ ఖాలీద్, లతాదేవి, బండారు మధు, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

మహిళా సంఘాల సభ్యులకు పెరటి కోళ్ల పంపిణీ

గొల్లపల్లి, సెప్టెంబర్ 21: మండలంలో మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సాయి మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు పెరటి కోళ్లను మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బీమ సంతోష్ అందించారు. కార్యక్రమంలో ఏపీఎం త్రివేణి, సీసీలు, వీవోఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేత

జగిత్యాల, సెప్టెంబర్ 21: యువత దేశానికి మానవ వనరులు అని ప్రముఖ వైద్యుడు బీఎన్ రావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు బీఎన్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, వంగలి రాజం, లైబ్రేరియన్ శకుంతల తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, సెప్టెంబర్ 21: మండల కేంద్రానికి చెందిన పోతు దేవక్కకు రూ. 31 వేలు, మకిలి సుగుణకు రూ. 40 వేలు, గొరికర్ రేఖకు రూ. 49 వేలు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, కాంగ్రెస్ నాయకులు శనివారం లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, నాయకులు మార్గం నర్సారెడ్డి, మ్యాదరి లాజర్, పుంద్ర సురేందర్‌రెడ్డి, ఉరుమడ్ల నర్సయ్య, దాసరి శంకర్, బలగం రాజేశ్, పోతు అశోక్, మ్యాకల రాజు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 21: గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకుంటేసంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్ సుల్తానా సూచించారు. ఆత్మకూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య లక్ష్మి పథకాన్ని వివరించారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, రాజేశ్వరి, ప్రమీల, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: పోషకాహారం గురించి వివరిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్ సుల్తానా

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 21: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని సీడీపీవో మమత పేర్కొన్నారు. తాటిపెల్లి సెక్టార్ పరిధిలోని టీఆర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. సీడీపీవో మాట్లాడుతూ, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రాజశ్రీ, లావణ్య, భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ వనిత పాల్గొన్నారు.

పెద్ద చెరువుకు హద్దులు ఏర్పాటు చేయండి

మారుతీనగర్, సెప్టెంబర్ 21: పెద్ద చెరువుకు హద్దులు ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. మెట్‌పల్లి పట్టణంలోని పెద్ద చెరువు పరిసర ప్రాంతాలను శనివారం ఆయన పరిశీలించారు. బఫర్‌జోన్ పరిధి ఎక్కడి వరకు ఉందని ఇరిగేషన్ డీఈ అరుణ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. చెరువు స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా హద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ మోహన్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల, సెప్టెంబర్ 21: తిరుమలలో లడ్డూ కల్తీ చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు కోరారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, పుప్పాల సత్యనారాయణ, నరేందుల శ్రీనివాస్, రాములు, వేముల సంతోష్, వేముల పోచమల్లు, కట్ట విజయ్, బండారి మల్లికార్జున్, ఎడమల వెంకట్ రెడ్డి, అడ్డగట్ల పరాంధం, బోగ దేవన్న, రాపర్తి రవి, సిరిపురం గంగారాం పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 21: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పేర్కొన్నారు. జగిత్యాలలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించి, కళాశాల ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలియామక్సూద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతి రెడ్డి, అధ్యాపకులు తిరుపతి, రిజ్వాన, సునీత, శ్రీలత, జగన్, రామయ్య, సుమేరా, సాజిద్, మజిద్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, సెప్టెంబర్ 21: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంపై మున్సిపల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తడి, పొడి, హానికర చెత్తను వేరు చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలు, ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలె అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేశ్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్, సెప్టెంబర్ 21: రాయికల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి, మెప్మా సీవో శరణ్య, ప్రధానోపాధ్యాయుడు శ్రీపతి రాఘవులు, పొన్నం రమేశ్, పీఈటి పారిపెల్లి గంగాధర్, మున్సిపల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మారుతీనగర్, సెప్టెంబర్ 21: పట్టణ ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా మున్సిపల్ సిబ్బందికి అందించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ కోరారు. పట్టణంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ నాగేశ్వరరావు, ఇన్‌చార్జి ఎస్ఈ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఈఈ మారు విష్ణు, జవాన్ నిజాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయంలో న్యాయమూర్తి పూజలు

కోరుట్ల, సెప్టెంబర్ 21: పట్టణంలోని వేంకటేశ్వరాలయంలో శనివారం కోరుట్ల, మెట్‌పల్లి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి అరుణ్‌కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకుడు బీర్నంది లక్ష్మీనర్సింహాచార్యులు న్యాయమూర్తి దంపతులకు స్వామి వారి ప్రసాదం అందించి, శేష వస్త్రంతో సత్కరించారు. ఇక్కడ ఆలయ జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, భక్తులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కోరుట్ల, సెప్టెంబర్ 21: పట్టణంలోని సీనారె కళాభవనంలో శనివారం కరీంనగర్ మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. దవాఖాన వైద్యులు తాహ, హర్షిత్ వైద్య 200 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఏకో పరీక్షలు నిర్వహించారు. గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆడెపు కమల-మధు, దవాఖాన మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

వెల్గటూర్, సెప్టెంబర్ 21: వెల్గటూర్ మండలం పాషిగామ ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు యాదలక్ష్మి, చంద్రకళను విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు శనివారం సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నీలం సంపత్‌కుమార్, ఉపాధ్యాయుడు చిప్ప మహేశ్, సీఆర్పీ వైద్య వెంకటేశ్వర్లు, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ గుండ మంజుల, ఎస్ఎంసీ మాజీ చైర్‌పర్సన్ లత, అంగన్‌వాడీ టీచర్ రాజేశ్వరి, నాయకులు గోపతి నరేశ్, శ్రీధర్, నాగరాజు, కంటెం ప్రవీణ్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సమావేశం

మల్యాల, సెప్టెంబర్ 21: మండల కేంద్రంలో బీజేపీ నాయకులతో శనివారం పార్టీ చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు శ్రవన్‌రెడ్డి, నాయకులు శ్రవన్, గుగ్లిళ్ల రమేశ్, వాసాల రమేశ్, గాజుల మల్లేశం, కెల్లేటి రమేశ్, బూత్‌స్థాయి ఇన్‌చార్జులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, సెప్టెంబర్ 21: తిప్పాయిపల్లిలో బీజేపీ మండలాధ్యక్షుడు రేకులపల్లి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సభ్యత్వ నమోదును మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ రమేశ్, నాయకులు బాస సత్యనారాయణ. వాసాల రమేశ్ పరిశీలించారు. నాయకులు పెరుక శ్రావణ్, చల్ల శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చి రాములు, శోభన్, అంజయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21: తిమ్మాపూర్ తండా గ్రామ పంచాయతీలో ఎలక్ట్రిషీయన్‌గా విధులు నిర్వహిస్తున్న అరిగడ్డి రాజేశ్ అనారోగ్యంతో బాధపడుతుండగా, చికిత్స కోసం వేములకుర్తి పంచాయతీ కార్యదర్శి గురుడు శ్రీకాంత్ తోటి పంచాయతీ కార్యదర్శులు, స్నేహితులు, బంధువుల నుంచి రూ.20వేలు సేకరించారు. శనివారం ఎంపీడీవో చంద్రశేఖర్ చేతుల మీదుగా నగదును రాజేశ్‌కు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నిరోష, నాయకులు భూక్యా విజయ్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే సహకార సంఘాల ధ్యేయం

ధర్మపురి, సెప్టెంబర్ 21: రైతుల సంక్షేమమే సహకార సంఘాల ధ్యేయమని డీసీఎంఎస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ధర్మపురి సహకార సంఘ భవనంలో శనివారం చైర్మన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం లావాదేవీలు, ఆదాయ వ్యయాల గురించి చర్చించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పెరుమాండ్ల ఎల్లాగౌడ్, బలిజపల్లి లింగన్న, జాజాల లక్ష్మి, పెరుక రమేశ్, అశోక్, రవి, రాజు దాసరి రత్న, సీఈఓ అయ్యోరి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా పుష్పలత

మల్లాపూర్, సెప్టెంబర్ 21: మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా గుండంపల్లి గ్రామానికి చెందిన అంతడ్పుల పుష్పలత, వైస్ చైర్మన్‌గా మల్లాపూర్‌కు చెందిన ఇట్టెడి నారాయణరెడ్డి, డైరెక్టర్లుగా నూతిపల్లి రాజం, చిలివేరి రాము, కొత్తపల్లి రాజిరెడ్డి, గురిజెల గంగారెడ్డి, నాయిని రాజేందర్, బద్ధం రాధ, నల్ల శ్రీనివాస్, భూక్యా వాసిరాం, బొల్లం ఆకాంక్ష, మహ్మద్ జమలొద్దీన్, చౌడారపు శ్రీనివాస్, నిమ్మల భూంరెడ్డి నియమితులయ్యారు. కాగా, తమ నియామకానికి కృషి చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, టీపీసీసీ